# పెద్దలకు మాత్రమే



# ఫస్ట్ నైట్

## సామర్ల లక్ష్మీరాజ్

**ర**య్య్... మంటూ దూసుకెళ్ళి పోతోంది ఆటో— ఖాళీగా!

"ఏయ్! ఆటో... ఆటో!" చప్పట్లు కొడుతూ... పరుగెడుతూ ఆమె.

రివర్స్ చేసుకొచ్చి టక్కున బ్ర్ ర్ ర్... మంటూ ఆమె ముందాగింది ఆటో!

"ఓహ్ కరీంబాబా! నువ్వా!" అతన్నా స్థితిలో చూసి ఆశ్చర్యపోతూ అడిగిందామె.

"బాగున్నావా బేటీ! అమ్మా నాన్నా అందరూ బావున్నారా?" ఆప్యాయంగా పలకరిస్తూ...

"అందరూ బావున్నారు! కాని నువ్వేంటి ఇలా? ఆటో డ్రైవర్‌గా అసలు విజయవాడనుండి ఎప్పుడొచ్చేశావ్?"

ఆ మాటలను చిన్నగా నవ్వేసి ఊరుకున్నాడు కరీం!

"అన్నట్లు రెహానా! సల్మాన్! బావున్నారా?" చిన్ననాటి నేస్తాలను గూర్చి అడుగుతూ...

బావున్నారన్నట్లు తల వూపుతూ "ఎక్కడికెళ్ళాలి?" అడిగాడు.

"చిక్కడపల్లి! పోనీ!" ఆటోలో కూర్చున్న ఆమెలో... ఉరకలేస్తోన్న ఉత్సాహం...

మనసు విహంగంలా ఆకాశంలో.

'ఆనంద్' అతన్ని తలచుకోగానే విచ్చుకున్న నవ్వు! తనకోసం ఎదురుచూస్తూ... ఇంకా రాలేదన్న కోపం ఆ కళ్ళలో తొంగిచూస్తూ... ఓహ్! ఆనంద్... ఐ లవ్ యూ... ఐ లవ్ యూ... మనసు పాడుతున్న మౌనగీతం...

అప్రయత్నంగా అతనితో తన పరిచయం గుర్తొచ్చి...

* * *

సుదర్శన్ థియేటర్!

జనసందోహంతో కిటకిటలాడి పోతోంది!

అందులోనూ... మెగాస్టార్ చిత్రరాయె...

ఇహ చెప్పక్కర్లా?... టిక్కెట్లు దొరక్క చిక్కమొహాలేసి ఓ మూల వారగా నిలబడ్డారు ఆమె, ఆమె చెల్లెలు!

ఇంతలో—

"ఏమండోయ్! దివ్యభారతిగారూ! ఏమిటీ? టిక్కెట్లు దొరకలేదా? నా దగ్గరున్నాయ్! కావాలా!"

ఓ మాన్లీ ఫిగర్ దగ్గరకొచ్చి అడుగుతుంటే...

చుట్టూ చూసింది! సందేహం లేదు...

అతను పిలుస్తున్నది తననే!

"నా పేరు దివ్యభారతికాదు!" చిరుకోపంగా చూస్తూ...

"ఏమిటి? దివ్యభారతికాదా! చంపేసారు పొండి! అచ్చం ఆమెలానే వున్న ఆ కళ్ళు — ఆ లేలేత చెక్కిళ్ళు — చిన్న నోరు... అందంచిందే అమాయకత్వం —

ఓవ్! వ్వాటే బ్యూటీ యూ ఆర్..." ఒత్తయిన క్రాఫ్ తమాషాగా ఎగరేస్తూ అతను.

కథ మామూలే— లవ్ ఎట్ ఫస్ట్ సైట్!

అమ్మాయి మనసు పూలతేరుపై...

అబ్బాయి వయసు పైటంచు పైనా...

* * *

ఓ ఇంటిముందాగింది ఆటో. చెంగున లేడిపిల్లలా దూకు... తలుపు తట్టింది.

తలుపు తీయడం ఆలస్యం... సుడిగాలిలా ఆమెను మట్టేశాడు అతడు.

రెండు చేతుల్లో పైకెత్తి... ఎంతో... ంపై పడేస్తూ... ఆ కళ్ళను... ముద్దాడుతూ...

"ఏయ్! ఏమిటంత ఆలస్యం?"

"నీకేం? ఎన్నయినా చెబుతావ్! అందరి కళ్ళు గప్పి వచ్చేసరికి...!" కిలకిలా నవ్వేస్తూ...

అతని తలను గుండెలకదుముకుంటూ...

"ఆనంద్!" చెవిలో గుసగుసలాడింది.

"ఊ...!"

"ఎన్నాళ్ళిలా? మనం పెళ్ళాడాలి! నాకేదో అనుమానం... భయం... భయంగా వుంది!"

"ఎందుకూ?" ఎర్రబడిన ఆమె పెదవులు అందుకోబోతూ...

"పీరియడ్స్ మిస్...!"

ఉలిక్కిపడ్డాడు! ఆ కళ్ళలో క్రీనీడలు కదులాడుతుంటే... క్షణంలో సర్దుకుని... విరునవ్వు అతికించుకుని...


## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే ... చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ ... కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే ... వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

ఆంధ్రభూమి
ంటర్ సెన్సేషన్
థ రెండవ పేజీ
చదువుతున్నారు





"ఓ! యస్! అలానే పెళ్ళి చేసుకుందాం! డోంట్ వర్రీ బేబీ! ఐ లవ్ యూ సోమచ్! కమాన్!"

సెగ తగిలిన ఇనుములా సాగిపోతూ అతను!

జాజితీగలా అల్లుకుపోతూ ఆమె!

ఆ మర్నాడు...

ఆటో దిగుతూనే—

ఎదురుగా ఆ ఇల్లు!

పెద్ద తాళం కప్ప వెక్కిరిస్తో...

"ఎక్కడికెళ్ళినట్టబ్బా!" తడబడే అడుగులతో పక్కింటావిడని పిలిస్తే...

"నిన్నరాత్రే ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు!" టపీమని ఎగిరొచ్చింది సమాధానం.

"ఎక్కడికెళ్ళారో... కాస్త ఎ్ఎస్..." గొంతు తడారిపోతోంది ఆమెకు.

"తెలీదు! బహుశా ఊరొదిలి పోయినట్టున్నాడు!"

ధణేల్మంటూ మొహంమీదే తలుపేసేసింది ఆవిడ!

ఓ క్షణం నిశ్శబ్దం...

బస్! అర్థమయిపోయిందామెకు!

కరినాగులా — అతను.

కాగితంపూవులా— తాను.

కాళ్ళక్రింద భూమి జారిపో యా... జారిపో... ... ... కుపోతోంది.

కళ్ళు తిరుగుతున్నాయ్!

ఎవరో పట్టుకున్నారు. కళ్ళు తెరచి చూస్తే కరీం బాబా!

ఇలాంటివన్నీ ... ...

ఆ కళ్ళు భావరహితంగా!

* * *

ఒళ్ళంతా కదిలిపోయేలా...

గుండెలు ఎగసి ఎగసి పడుతుంటే...

వెక్కి వెక్కి ఏడుస్తోంది ఆమె!

ఫ్రంట్ మిర్రర్‌లో ఆమె రూపం స్పష్టంగా సుస్పష్టంగా కనిపిస్తోంది కరీంబాబాకు.

సడన్ బ్రేక్‌తో ఆగింది ఆటో


ఉలిక్కిపడి చూసింది ఆమె!

ఎదురుగా ఓ పెద్ద బిల్డింగ్...

పేరొందిన హాస్పిటల్!

"ఇదేవిటి? ఇక్కడికి తీసుకొచ్చావ్ బాబా?" బిత్తరపోతూ గాభ ... ... ఆ ...

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు**



భయం తొంగి తొంగి చూస్తోంది.

"ఒక్కసారి నాతో రా తల్లీ!" ఆ కంఠం అభ్యర్థిస్తున్నట్లుగా మౌనంగా అతన్ని అనుసరిస్తే...

ఓ చోట నిర్ఘాంతపోయిందామె!

రెహానా! రెహానా! తన చిన్ననాటి నేస్తం! కరబ్‌బాబా జాన్‌కీ టుకడా! చిక్కి శల్యమై తెల్లగా పాలిపోయిన మొహంతో — ఆ మొహంలో ఎక్కడా కళాకాంతుల్లేవ్! నీరసంగా బెడ్‌మీద పడుకుని వుంది!

"ఏవయింది రెహానాకి? అసలెందుకిలా తయారైంది?" బాధగా కరీంబాబావైపు తిరిగి అడిగిందామె!

అదిగో అప్పుడు బ్రద్దలయింది అతని కంఠం... "ఏం చేయమంటావ్? ఏం చెప్పమంటావ్ తల్లీ! దారినపోయే ఓ కౌన్‌కిస్కాగాడిని ప్రేమించింది. వాడి వూరు పేరు అడ్రస్ ఏదీ తెలియదు. వాడు విసిరిన రెండు పొగడ్తలకే మురిసిపోయింది. రోజూ అతని గదికి వెళుతూ వస్తూ... ఆఖరికి దీన్ని వాడుకుని వాడి దారిన వాడు పారిపోయాడు! దాంతో మానసికంగా దెబ్బతిని పిచ్చిదై... ఆ పరిసరాలకు దూరంగా ఇదిగో ఇక్కడికొచ్చి... గుట్టుగా మూడునెలల పాపాన్ని కడిగేశాం తల్లీ" చెబుతోన్న ఆ తండ్రి కంఠంలో దుఃఖపుజీరలు.

కూతురి దుస్థితికి తల్లడిల్లిపోతూ "పెళ్ళి కాకుండా తల్లయితే లోకం బ్రతకనిస్తుందా తల్లీ! కైమా చేసి నంజుకుతింటారు జనం! తొందరపాటుతనం తప్పితే కొంచెం కూడా దిమాక్ పెట్టి ఆలోచించరు ఈ కాలపు పిల్లలు. అడుసులో కాలేసి గోలెత్తేకంటే ముందుగానే జాగ్రత్తపడితే..."

చెళ్ళుచెళ్ళున వచ్చి తగులుతున్నాయ్ అతని మాటలు. గుండెనెవరో కవ్వంతో చిలికేసి మెలిపెట్టేస్తున్న బాధ ఆమెలో!

సిగ్గుతో చితికిపోతూ... "బాబా! నా పరిస్థితికూడా రెహానాలా.. కొంచెం... దయచేసి డాక్టర్‌తో మాట్లాడు..."

వణుకుతున్న కంఠంతో అడగలేక అడుగుతూ ఆమె! నిర్వికారంగా ఆమెనే చూస్తో... అతను!

**—వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ✱**